## మాసాయిపేటలో నగదు పట్టివేత..


వివరాలు మెయిన్‌లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 13 మే , 2024 | పేజీలు : 03


# భూపాలపల్లి అసెంబ్లీ పరిధిలో 317 పోలింగ్ కేంద్రాలు

### ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నేడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.ఆది వారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రిని పంపిణి ప్రక్రియను జెండా ఊపి ప్రాంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు,పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమనింధనలను తప్పక పాటించాలని తెలిపారు.ఉదయం 5:30 గంటలకు పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని అన్నారు.భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 8 మండలాలలో 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 62 సమశ్యాత్మక పోలింగ్ కేంద్రాలు,7మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని,అట్టి పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,సిసి కెమెరాల ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించనున్నట్లు వివరించారు.నియోజకవర్గంలో 2లక్షల 76వేల 752 ఓటర్లు ఉన్నారని అందులో 1,40,230 మంది మహిళలు,1,36,507 మంది పురుష ఓటర్లు థర్డ్ జెండర్స్ 7గురు కాగా సర్వీస్ ఓటర్లు 194 మంది ఉన్నారని ఆయన తెలిపారు.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని,ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని




కోరారు.పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు,వయోవృద్దులకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచామన్నారు.2019 పార్లమెంట్ ఎన్నికల్లో మన జిల్లాలో 62 శాతం పోలింగ్ జరిగిందని ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఆర్డీవో మంగీలాల్, సంబందిత అధికారులు పాల్గోన్నారు.




# దుబ్బాక నియోజకవర్గంలో మొత్తం 253 పోలింగ్ కేంద్రాలు





### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

**ప్రజాపక్షం/దుబ్బాక :** లోక్ సభ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక నియోజకవర్గ అస్టిడెంట్ ఎన్నికల అధికారి గరిమా అగ్రవాల్ తెలిపారు. ఆదివారం దుబ్బాక మున్సిపాలిటి పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గంలో మొత్తం 253 పోలింగ్ కేంద్రాల్లో 2,00,125 పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఓటర్లందరూ తప్పనిసరిగా సోమవారం జరిగే పోలింగ్‌లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు మన పోలీసు అధికారలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ కెఆర్ నాగరాజు, ఎంపీ అభ్యర్థి కడియం కావ్య



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మందల సాంబయ్య అనారోగ్యానికి గురై మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యలు సాంబయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వంగపహాడ్ ప్యాక్స్ ఛైర్మన్ మేర్గు రాజేష్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మార్త రవీందర్, సముద్రాల మధు, నలుబోలు రవీందర్, మేర్గు మొగిలి, వంశీ తోపాటు వారి కుటుంబ సభ్యులు, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద నుండి 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆత్మకూరు సీఐ క్రాంతి కుమార్ తెలిపారు. గ్రామాలలో ప్రజలు ఎవరూ గుమి కూడరాదని సూచించారు.మండలంలోని 16 గ్రామాలలోని 32 పోలింగ్ బూత్ లలో 45 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని సీఐ తెలిపారు. మండల ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల నియమాలు ఉన్నందున అందరూ సహకరించాలని సీఐ కోరారు.

## ఆర్ కృష్ణయ్యపై దాడి దుర్మార్గం



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యపై రాయితో దాడి దుర్మార్గమని,దీనిని బీసీలపై జరిగిన దాడిగా భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ అన్నారు.ఆదివారం హన్మకొండలో ఆయన మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య ఆంధ్రాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గురువారం ప్రచారం నిర్వహిస్తుండగా గుర్తు తెలియని దుండగుడు ఆయనపై రాయితో దాడి చేసిన ఘటనలో ఆయన వీపుపై గాయం అయిందని తెలిపారు.తక్షణమే పోలీసులు నిందితున్ని గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులను చూడాలని బైరి రవి కృష్ణ గౌడ్ కోరారు.

## అంతర్జాతీయ విద్యాసదస్సుకు డాక్టర్ పరంజ్యోతి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఈనెల 12వ తేదీ నుంచి 18 తేదీ వరకు జరిగే అంతర్జాతీయ సదస్సుకు ఒయాసిస్ విద్యా సంస్థల చైర్మన్, నిసా (నేషనల్ ఇండిపెండెంట్ అలయెన్స్) ఉపాధ్యక్షులు డాక్టర్ జన్ను పరంజ్యోతి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ నెల 12వ తేదీ నుంచి హెల్సింకి, ఫిన్లాండ్లో నాలుగు రోజుల పాటు, టాలిన్, ఎస్టోనియాలో రెండు రోజులపాటు సదస్సులు జరగనున్నాయని వివరించారు. ఈ సదస్సులో ఆయన భారతీయ విద్యా విధానంపై మరియు వివిధ దేశాలలో అవలంభిస్తున్న విద్యా వ్యవస్థపై, మారుతున్న ఆధునిక విధానాలపై ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి ప్రముఖ విద్యావేత్తలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## గంగదేవపల్లిని సందర్శించిన మహేంద్ర యూనివర్సిటీ విద్యార్థులు



**ప్రజాపక్షం/గీసుకొండ :** జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలంలోని గంగదేవపల్లి గ్రామానికి శనివారం హైదరాబాద్ బహదూర్‌పల్లిలోని మహేంద్ర యూనివర్సిటీ విద్యార్థులు సందర్శించారు. స్టూడెంట్స్ క్లబ్ ప్రెసిడెంట్ నవ్యాన్స్, సెక్రటరీ తోట అశ్వద్‌కుమార్, ప్రగతి, శ్రీజల నాయకత్వంలో బీటెక్, లా, మేనేజ్‌మెంటు చదువుతున్న వారు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గంగదేవిపల్లిలో వివిధ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రజల భాగస్వామ్యంతో ఇంటింటికి మరుగుదొడ్డి, నల్లా కనెక్షన్లు ప్రతీ సంవత్సరం నవంబరు నెలలోనే గ్రామపంఆచయతీ పన్నుల చెల్లింపులు, 50 ఏళ్ల లోపు వారందరూ అక్షరాస్యత, ఇద్దరు పిల్లలతోనే కుటుంబ నియంత్రణ పాటించడం తదితర అనేక విషయాలను సాధించుకోవడం వల్ల 2012 నుంచి నేటి వరకు 6వ తరగతి సోషల్‌లో గంగదేవిపల్లి గ్రామాభివృద్ధిని పాఠ్యాంశంగా చేర్చడం జరిగిందన్నారు. బాలవికాస సంస్థతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో 26 అవార్డులు, వీటితో పాటు నగదు పారితోషికం రూ. 11.48 లక్షలు వచ్చినట్లు జిల్లా ట్రైనింగ్ మేనేజర్స్ కూసం రాజమౌళి, వనపర్తి కరుణాకర్‌లు విద్యార్థులకు వివరించారు. గ్రామస్థులు సాధించిన అనేక అభివృద్ధి అంశాలను తెలుసుకొని గ్రామస్థులను విశ్వాసంతో ఐక్యపర్చి నడిపినందుకు నాయకత్వాన్ని విద్యార్థులు అభినందించారు.

## అవోపా ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/జఫర్గడ్ :** 2023/24 విద్యా సంవత్సరంలో ఇంటర్, పదవ తరగతిలో మెరిట్ సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను జఫర్గడ్ మండల అవోపా ఘనంగా సత్కరించింది. ఆదివారం మండల కేంద్రంలోని వైశ్య సంఘం హాలులో మెరిట్ విద్యార్థుల అభినందన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు అంచూరి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులలో, తల్లిదండ్రులలోను ఆత్మవిశ్వాసం కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలను తాము చేపడుతున్నట్లు తెలిపారు. మెరిట్ సాధన కోసం విద్యార్థులు వారు చేసిన కృషిని, అదేవిధంగా తమ పిల్లల భవిష్యత్ కోసం తాము అనుసరిస్తున్న విధానాల గురంచి తల్లిదండ్రులు సభాముఖంగా వివరించారు. పదవ తరగతిలో పట్టూరి రీతిక (9.8), గండె వర్ష (9.8), దొడ్డ నిఖిల్ (9.5), బజ్జూరి శశాంక్ (9), పట్టూరి శ్యామల్ (8), ఇంటర్‌లో పట్టూరి శ్రీలక్ష్మి (981), పాలకుర్తి అర్చన (902)లను అవోపా బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో బెలిదె చందర్, దొడ్డ రాజ్‌కుమార్, బజ్జూరి మెడికల్ కృష్ణమూర్తి, గండె సోమన్న, పట్టూరి కృష్ణ, దొడ్డ రమేష్, బజ్జూరి సంతోష్, పట్టూరి వేణు, అంచూరి యుగంధర్, గండె సీతారాములు, ఇమ్మడి అశోక్, నమఃశివాయ, శ్రవణ్‌కుమార్, కమల, శ్రావ్య, మాధవి, మమత, ఉమ, మాధవి, శిరీష పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శం ఆదిశంకరాచార్యులు





**ప్రజాపక్షం/నెక్కొండ :** భారతదేశానికి, భావితరాల భారతీయులకు ఆదర్శప్రాయుడు ఆదిశంకరాచార్యులని ఆదిశంకరాచార్య జయంతిని పురస్కరించుకొని మండలంలోని ముదిగొండ సుబ్రమణ్యస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పురోహితులు కోట్ల కోటిలింగశాస్త్రి, నవీన్ శాస్త్రిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఆది శంకరాచార్యుడు ఆది అనగా మొదటివాడు అలాంటి జగద్గురు ఆది శంకరాచార్యులు భావితారాల కోసం, ఆధ్యాత్మిక విజ్ఞాన సంపద, వైభవం సాంప్రదాయ పునర్జీవనానికి నాంది పలికి, నేటి తరానికి మార్గదర్శకత్వం చూపిస్తున్న మహానుభావుడు ఆనాడే మన కోసం కనకధారా స్తోత్రం, మాతృ పంచకం, భజగోవిందం, బ్రహ్మసూత్ర భాష్యాలు, శివానందలహరి, సౌందర్యలహరి, వివేక చూడామణి లాంటి అత్యంత విలువైన జ్ఞాన సంపదను మానవాళికి అందించారని వారన్నారు. ఆది శంకరాచార్యులు వారు చూపిన మార్గాల్లో మనం పయనిస్తూ జీవితం ధన్యమవుతుందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## 869 పోలింగ్ కేంద్రాలు..4వేల 132 మంది సిబ్బంది

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం జరగనుండగా అన్ని ఏర్పాట్లు జరిగాయి. పోలింగ్ సామాగ్రి ఈవిఎంలు, వివి ఫ్యాట్స్ ఆదివారం సాయంత్రానికే పోలింగ్ కేంద్రాలకు చేరాయి. జనగామ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా 869 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 4వేల 132 మంది సిబ్బందిని నియమించారు. ఆదివారం ఉదయం నియోజకవర్గ కేంద్రాల్లో ఈవిఎంల పంపిణీ పూర్తి కాగా సాయంత్రానికే పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు. ఉదయం 7 గంటల నుండే పోలింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

జనగామ జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉండగా జనగామ భువనగిరి పార్లమెంట్ పరిధిలో, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి వరంగల్ పరిధిలో ఉన్నాయి. జనగామ నియోజకవర్గంలో 2లక్షల 42వేల 771 మంది ఓటర్లు ఉండగా 278 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. స్టేషన్‌ఘనపూర్‌లో 2లక్షల 54వేల 110 మంది ఓటర్లు ఉండగా 295 పోలింగ్ కేంద్రాలు, పాలకుర్తిలో 2లక్షల 55వేల 514 మంది ఓటర్లు ఉండగా 296 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 869 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా పోలింగ్ కేంద్రానికి నలుగురు చొప్పున జనగామకు 1324 మంది, స్టేషన్ ఘనపూర్‌లకు 1396 మంది, పాలకర్తి 1412 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఈవిఎంలు, బ్యాలెట్ యూనిట్లు పంపిణీ చేశారు. జనగామ నియోజకవర్గలో 1046 ఈవిఎంలు, 394 కంట్రోల్ యూనిట్లు, వివి ఫ్యాట్లు 395 కేటాయించగా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి 1122 బ్యాలెట్లు, వివి ఫ్యాట్లు 422 కేటాయించగారు.

మైక్రో అబ్జర్వర్లు 62 మందిని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గ వారిగా సెక్టార్లు, రూట్‌లుగా ఏర్పాటు చేసి ఎన్నికల సమాగ్రిని పంపిణీ చేశారు.

## ఆర్థిక సహాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన సొప్పరి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్‌గౌడ్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోదైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, సత్తయ్య, మహేష్, కనకయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, భాస్కర్, కమలాకర్, రాములు పాల్గొన్నారు.

## నల్ల రామ క్రిష్టయ్య ప్రథమ వర్థంతి వేడుకలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని పోచన్నపేట గ్రామంలో మాజీ ఎంపీడీవో నల్ల రామ క్రిష్టయ్య ప్రథమ వర్థంతి వేడుకలకు పలు పార్టీల నాయకులు, గ్రామస్థులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ నలుగురికి సహాయం చేసే నిజాయితీగల వ్యక్తిత్వం ఉన్న మాజీ ఎంపీడీవో నల్ల రామక్రిష్టయ్య పేద ప్రజలకు న్యాయం చేకూరేలా చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చుంచు విజయేందర్, పర్వతం నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు ఈదులకంటి వెంకట్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, శ్రీధర్, ఉపేందర్ రెడ్డి, బందారం క్రాంతి కుమార్, కొక్కలకొండ బాబు, దత్రపు నరేష్, బద్రి, గంగరబోయిన మహేందర్, శ్రీనివాస్, ఎంఆర్‌పీఎస్ నాయకులు అల్వాల నరసింగ రావు, నరేష్, రాజు, మృతుని కుటుంబ సభ్యులు నల్ల అశోక్, శ్రావణ్ కుమార్, గ్రామస్థులు, పలువురు పాల్గొన్నారు.

## బూత్ ఏజెంట్ల సన్నాహక సమావేశం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** నేడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బూత్ ఏజెంట్ల సన్నాహక సమావేశం ఆదివారం ఓ సిటిలిని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పోలింగ్ బూత్ ఏజెంట్లకు పోలింగ్‌స్టేషన్‌లో విధులను నిర్వహించే ప్రక్రియలో దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శ సభ్యులు రత్నం సతీష్ షా, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, పార్లమెంట్ విస్తారక్ హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధం నరేష్, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ఒక ఆయుధం.... స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/ములుగుజిల్లా ప్రతినిధి :** ఓటు ఒక ఆయుధమని...ప్రజలు స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలని దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దుర్గం సూరయ్య తెలిపారు. ప్రజా గాయకుడు శ్యామ్ ఓటు చైతన్య యాత్ర వెంకటాపూర్ మండలం రాజేశ్వరరావుపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్ కళాబృందం వివిధ రకాల పాటలతో మాటలతో చైతన్యపరిచారు. ఈ సందర్భంగా దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు దుర్గం సూరయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసినప్పటి నుండి వివిధ రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాల పంపిణీ, ఎండాకాలంలో మజ్జిగ, సల్ల, జావా పంపిణీలతో పాటు ప్రజా చైతన్య కార్యక్రమాల చేపట్టడం జరిగిందన్నారు. ఓటర్లు ఓటు యొక్క విలువ, ప్రజలకు ఓటు వలన ఉపయోగపడే విషయాలపై పూర్తిగా వివరించారు.

## బాలకృష్ణను ఓదార్చిన ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా సంయుక్త కార్యదర్శి కూరాకుల బాలకృష్ణ మాతృమూర్తి సమ్మక్క ఇటీవల మరణించగా బండారుపల్లిలో వారి కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్యలు పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణను అక్కున చేర్చుకొని ఓదార్చారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి సహాయనిధి నుండి 25 కిలోల బియ్యం, పదివేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, ఉపాధ్యక్షులు బొచ్చు రాజేందర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల కృష్ణ, ఎంఎల్‌సి ఎన్నికల ఇన్‌చార్జి కొడిపాక రవి, కోకన్వీనర్ కత్తుల రమేష్, ములుగు మండలాధ్యక్షుడు సంజీవ, ఉపాధ్యక్షులు గంగయ్య పాల్గొన్నారు.

# సిద్దిపెట్‌లో 9.66.33 ఓటరు...1152 పోలింగ్ కేంద్రాలు




* 122 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తింపు
* సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు
* ఉదయం 7గంటల నుండి 6గంటల వరకు పోలింగ్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఈనెల 12న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రజాతీర్పుకు సిద్ది పేట జిల్లాలో పోలింగ్‌కు సర్వ సిద్ధమైంది. సోమ వారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. సిద్దిపేట జిల్లా ఓటర్లు మూడు పార్లమెంట్ నియోజ కవర్గాల అభ్య ర్థులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సిద్ది పేట జిల్లా లో మెదక్, భువనగిరి, కరీంనగర్ పార్ల మెంట్ స్థానాల్లో విస్తరించి ఉంది. సిద్దిపేట ,గజ్వేల్, దుబ్బాక నియోజక వర్గాల ఓటర్లు మెదక్ పార్లమెంట్ అభ్యర్థులకు ఓటు వేయ నుండగా, హుస్నాబాద్ నియోజక వర్గంలో ఓటర్లు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థులకుఓటు వేయనున్నారు. అలాగే బెజ్జంకి మండలం ఓటర్లు సైతం కరీంనగర్ పార్లమెంట్ అభ్య ర్థులకు ఓటు వేయనున్నారు. చేర్యాల,మద్దూరు, కొము రవెల్లి, దూల్‌మిట్ట మండలాలకుచెందిన ఓటర్లు భువన గిరి పార్లమెంట్ అభ్యర్థులకు ఓటు వేయనున్నార. నాలుగు నియోజక వర్గాలు ఉన్న జిల్లాలో 131 రూట్లుగా విభజించారు. ఈవిఎంలతో పాటు వివి ప్యాట్ ఇతర పోలింగ్ సామాగ్రిని ఆదివారం మధ్యాహ్నం ప్రిసిడింగ్ అధికారులకు అప్పగించారు. సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర మిక్కిలినేని మనుచౌదరి, సిపి డాక్టర్ అనురాధ స్వయంగా దగ్గర ఉండి సిద్ధం చేసిన ఈవిఎంలను, ఇతర సామాగ్రిని పరి శీలించారు. జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ నియోజక వర్గాల్లో 9.66.330 మంది ఓటర్లకు 1152 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.122 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటుచేశారు. 122 సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లుగా గుర్తించారు. సిద్దిపేటలో 273, దుబ్బాకలో 253, హుస్నాబాద్ 304, గజ్వేల్‌లో 322 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సిద్దిపేట నియోజక వర్గంలో 2.37.591 మంది ఓటర్లు, దుబ్బాకలో 2.00.125. గజ్వేల్ 2.80.913 ఓటర్లు, హుస్నాబా ద్‌లో 2.47.701 ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోనున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర పారామిలిటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటుచేశారు. ఎన్నికల సామాగ్రిని తరిలించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారు.



6వేలకు పైగా సిబ్బందిని పోలింగ్‌ను వినియోగిస్తు న్నారు. ప్రజలను నిర్భయంగా ఓటు హక్కును వినియో గించుకునేవిధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

* పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది, ఈవిఎంలు

పార్లమెంట్ ఎన్నికల కోసం కేటాయించిన ఈవి ఎంలు పోలింగ్ సామాగ్రితో అయా పోలింగ్ స్టేషన్లను చేరుకున్న సిబ్బంది పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వివిధ జిల్లాలకు చెందిన ఉద్యోగులు ఆదివారం ఉదయం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలకు చేరు కున్నారు. సిద్దిపేట నియోజక వర్గంకు చెందిన ఎన్ని కల సామాగ్రిని పట్టణ శివారులో ఇందూర్ ఇంజనీ రింగ్ కళాశాలకు చెందిన గజ్వేల్ ఐవోసి, దుబ్బాక లచ్చపేట మోడల్ స్కూల్, హుస్నాబాద్ మోడల్ స్కూల్‌లో ఈవిఎంలను వివి ప్యాట్‌లతో ఇతర సామా గ్రిని తీసుకున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక బస్సులో బందోబస్తు, మధ్య పోలింగ్ కేంద్రాలకు చేరు కున్నారు. కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించారు.

## పట్టణాల నుండి పల్లెలకు జనం

**ప్రజాపక్షం/నెక్కొండ :** సోమవారం రాష్ట్రంలో జర గనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు వేయడం కోసం బతుకుదెరువు కోసం పట్టణాలకు వెళ్ళిన కుటుంబాలు పల్లెలకు చేరుకున్నాయి. పల్లెల్లోని ప్రజల్లో బలంగా నాటుకున్న వారం ఓటు వేయక పోతే మరణించిన వాడితో లెక్క అని పూర్వకాలం నుండి ఒక నానుడి అందుకే పల్లెల్లో పోటీ పడి ఓటు వేయడానికి ప్రజలు వస్తారు. సుదూర ప్రాంతాలలో ఉన్న వారు సైతం పల్లెలకు వస్తారు. ఇది వారి చైతన్యం అనుకోవాలో తెలియదు కానీ ప్రభుత్వం అందరూ ఓటు వేయండి అని ప్రచారం చేస్తున్న తరుణంలో పల్లెకు మాత్రం ఇది వర్తించదు అనడా నికి తండోపతండాలుగా సొంత గ్రామాలకు వస్తున్న ప్రజలను చూస్తే అర్థమవుతుంది. ఇప్పటికే నెక్కొండ మండలంలోని 54 పోలింగ్ బూత్‌లలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మృతదేహానికి నివాళులర్పించిన మాజీ స్పీకర్ సిరికొండ..




**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని కర్కపల్లి సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్య క్షుడు పోట్ల నగేష్ తండ్రి మాజీ ఉపసర్పంచ్ పోట్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న తెలంగాణ తోలి శాసన సభాపతి,ఎమ్మెల్సీ సిరికోండ మధుసూదనా చారి హజరై పోట్ల వెంకటేశ్వర్లు పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నాలు...

### ధర్మాజీపేటలో ఒక్కరిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/దుబ్బాక :** లోక్ సభ ఎన్నికల్లో ప్రధానమైన ప్రచార పర్వం ముగిసింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి మైకులు మూగబోయాయి. మరికొన్ని గంటల్లో జరుగనున్న ఎన్నికలు బిఆర్ఎస్,బిజేపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు దుబ్బాక నియోజకవ ర్గంలో డబ్బుల పంపకాలపై దృష్టి సారించాయి. ఓటు కింత అంటూ లెక్కగట్టి పోల్ చిట్టీలతోపాటు నగదును అందిస్తున్నట్లు తెలిసింది. ముఖ్యంగా అభ్యర్థులు తమకు విశ్వాసంగా ఉండే నాయకులు, అనుచరులతో పంపకాలు జరుగుతున్నారని సమాచారం. ఓ వైపు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటలో ఆది వారం దివిటి సాయికుమార్ ఓటర్లకు డబ్బులు పంచు తున్నారని, బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు దుబ్బాక ఎఫ్ ఎస్ టీ టీం లీడర్ నరేందర్‌రెడ్డి సంఘటన స్థలా న్నికి చేరుకొగా సాయికుమార్ దగ్గర రూ.11500/ నగ దుతో పాటు ఓటర్ల పేరుగల్ల చిట్టీలను స్వాధీనం చేసు కున్నారు. దీంతో దుబ్బాక ఎన్నికల అధికారి నరేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపారు. అలాగే చెల్లాపూర్‌లో ఇద్దరు బిఆర్ఎస్ నాయకుల ఇంట్లో మద్యం ఉందని గ్రామ స్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తొగుట మండలం కాన్గల్ గ్రామ శివారులోని గోదాంలో వందలాది తంసప్ బాటిల్‌లను తొగుట పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. ఓ వైపు అధికారులు తనిఖీలు చేపడుతూ అక్రమంగా రవాణా చేస్తున్న నగదును పట్టుకుంటున్నా వారి కండ్లు గప్పి గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. పోలీ సులు నిఘా ఉంటుందనే ముందే ఊహించిన పార్టీల నాయకులు మందుగానే తమకు కావాల్సిన చోట్లకు నగదు తరలించి చివరి రోజు పంపకాలు జరిపేందుకు చూస్తున్నారని తెలిసింది.

పోలీసులు కూడా అప్రమత్తమై చెకింగ్‌లు మరింత తీవ్ర తరం చేస్తున్నారు.రాజకీయ పార్టీల నాయకులు పోటాపోటీగా ఓటర్లకు డబ్బులు, మద్యం పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఆదివారం రాత్రి పూట ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు ప్రణాళిక సిద్ధం చేసిన్నట్లు సమాచారం.

## మండల వ్యాప్తంగా 25 పోలింగ్ స్టేషన్‌లు

**ప్రజాపక్షం/రామాయంపేట :** సాధారణ ఎన్నిక లకు రామాయంపేటలో ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల వ్యాప్తంగా 25 పోలింగ్ స్టేషన్‌లు రామాయంపేట మున్సిపా లిటి పరిధిలో 14 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బంది ఆదివారం ఆయా పోలింగ్ కేంద్రాలకు ఈవిఎం బాక్స్‌లతో తరలివె ళ్లారు. పట్టణంలోని హరిజనవాడలో సఖి పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 234 మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తు న్నట్లు మండల ఎన్నికల అధికారి తహశీల్దార్ రజనికుమారి వెల్లడించారు. సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలి పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరి గేలా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా పోలీ సులు పెద్ద ఎత్తున బందోబస్తు చేపట్టారు. సమ స్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసి నట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.




## అమ్మలకు ఆది నుండే భారత్‌లో ప్రథమ పూజ



**ప్రజాపక్షం/నెక్కొండ :** మే 12న ప్రపంచ మాతృదినోత్సవం జరుపుకుం టున్నారు. కానీ సనాతన ధర్మంలో భార తీయులు పూర్వకాలం నుండే మాతృ మూర్తిని ప్రతినిత్యం కొలుస్తారని నెక్కొండ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యయునారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృదేవోభవ అంటూ నిత్యం మనకు మన గురువులు బోధించేవారని, ఈ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ దేశాలు ఈ రోజు మాతృమూర్తులను గౌరవించడం, ప్రేమించడం, అభిమానించడం జరుగుతుంది. కానీ భారతీయులు నిత్యం తమ పాఠ్య పుస్తకాలలో గురువులు బోధించే ప్రథమంగా మాతృదేవోభవ అంటారని ఆమె గుర్తు చేశారు. ఇలాంటి మాతృమూర్తులను ప్రస్తుత పరిస్థితులలో కొందరు మాత్రు మూర్తులను వంటింటికే పరిమితం అనేలా చూస్తున్నారని ఈ ధోరణి విడనాడాలని అన్నారు.

## నర్సంపేట డివిజన్‌లో ఆరు మండలలో 283 పోలింగ్ కేంద్రాలు



**ప్రజాపక్షం/నర్సంపేట :** నేడు (సోమవారం ) జరిగే ఎన్నిక లకు సర్వం సిద్ధం చేసినట్లు నర్సంపేట అసెంబ్లీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి తెలిపారు. నర్సంపేట డివిజన్‌లోని ఆరు మండలాల పరిధిలో 283 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆది వారం ఎన్నికల సిబ్బంది నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో పోలింగ్ సామాగ్రిని అధికారులకు అందించారు. ఈఎన్నికల్లో మొత్తం 235,849మంది తన ఓటు హక్కును వినియోగించుకో నుండగా 1350మంది పోలింగ్ సిబ్బందిని నియమించగా 23మం దిని మైక్రో అబ్జర్వర్‌లుగా నియమించినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పూర్తి అయ్యేలా చూడాలని కోరారు.

## విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి



**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండలం లోని గూడూరు గ్రామానికి చెందిన నర్సయ్య దుక్కిటెద్దు ఆదివారం ప్రమా దవశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతిచెంది నట్లు బాధితుడు తెలిపారు. సుమారు దాని విలువ రూ.50వేలు ఉంటుందని వెంటనే ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు బోరున విలపించాడు.

## జనగామలో ఘనంగా మదర్స్‌డే



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామలో ఘనంగా మద ర్స్‌డే వేడుకలు జరిగాయి. జన గామ పట్టణంలోని పలు చర్చీలు, దేవాలయాల్లో మద ర్స్‌డే సందర్భంగా ప్రత్యేక పూజలు చేవారు. జనగామ పట్టణంలోని సియోన్ చర్చిలో మదర్స్‌డే సందర్భంగా తల్లులకు సన్మానం చేశారు. కేక్ కట్ చేసి తల్లుల ప్రధాన్యతను వివరించారు. అమ్మ మ్మతు, వారి బిడ్డలు, వారి కూతుర్లు ఇలా మూడు తరాల వారు పాల్గొని సంతోషంగా మదర్‌డే వేడకలు జరిపారు. పాస్టర్ జేమ్స్ ప్లెస్సీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీయోను చర్చితో పాటు సెంటినరీ బాప్టిస్టు చర్చి..ఇలా పలు చర్చీలు, దేవాలయాల్లో మదర్స్‌డే సంద ర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, పూజలు జరిగాయి.

## మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న..



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని కర్కపల్లి సర్పంచ్ పోట్ల నగేష్ తండ్రి మాజీ ఉపస ర్పంచ్ పోట్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్తన్న వారి పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.